# కర్నూలు । నంద్యాల
# వార్త

9 జనవరి , 2024 | మంగళవారం | పేజీలు 4


# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించండి

**: స్పందన కార్యక్రమంలో..**
**జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**



**కర్నూలు, జనవరి 08, ప్రభాతవార్త :**

స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య తో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలను ఎప్పటికప్పుడు నాణ్యతతో, గడువు లోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.. అర్జీదారునితో మాట్లాడి సంతృప్తి చెందే విధంగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలిసాధారణ ఎన్నికలు రానున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ నోడల్ ఆఫీసర్ లను ఆదేశించారు ..అన్ని పోలింగ్ కేంద్రాలలో ర్యాంప్, డోర్స్, కిటికీలు, విద్యుత్, లైట్లు, ఇంటర్నల్ వైరింగ్, పవర్ సప్లై కోసం సాకెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాడు-నేడు లో కవర్ కాని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని, అందుకు సంబంధించి నిధులు మంజూరు చేస్తానని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల విధులను నిర్వహించేందుకు సిబ్బంది వివరాలను గురువారం లోపు సమర్పించాలని మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి అయిన ఖజానా శాఖ డిడిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఓ కె.మధుసూదన్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, నాగప్రసన్న లక్ష్మి,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రం.. సీసీ రోడ్డు ప్రారంభం

**చాగలమర్రి, జనవరి8, ప్రభాతవార్త:**

మండలంలోని మద్దురు మెట్ట వద్ద రూ.24 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం,గ్రామ సచివాలయం వద్ద రూ.13లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో గ్రామ గ్రామానా రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత ్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు చక్కగా అమలయ్యాయన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేసీఎస్ కోఆర్డినేటర్ షేక్ బాబులాల్, మండల అధ్యక్షులు వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మిదేవమ్మ, బ్రాహ్మణపల్లె సర్పంచ్ మేట్ల మహేశ్వరి, ఎంపిటిసి బేబమ్మ, సింగిల్‌విండో అధ్యక్షుడు దస్తగిరి, మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి, వైసీపీ మండల ఉపాధ్యక్షులు వెంకటరమణ, వైసీపీ నాయకులు బొల్లవరం శ్రీనివాసరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ఎంపిటిసిలు నాయకులు, పాల్గొన్నారు.



- ఉడుకుతున్న రాజకీయం
- టీడీపీకి ఊపిరి గౌరు
- కాంగ్రెస్ వదిలిన బాణం షర్మిల..







# చేరికలతో.. ఎవరికి చెక్..!

బైరెడ్డి అనే పదం సంచనాలకు ఎట్టింది పేరు. దానిని ఢీకొన్న ఘన చరిత్ర గౌరు అనే పదానికి దక్కుతుంది. మరోసారి ఈ రెడు కుటుంబాల రాజకీయ రణ క్రీడలో తలపడి సెగరేపబోతున్నాయా లేక ఇరువురు ఒకే పార్టీ వేదికగా ప్రత్యర్థుల పార్టీపై విరుచుకు పడబోతున్నారా.... ఇది చెప్పడానికి అంత సులభంగా లేకున్నా ఆచరణలో ఇది సాధ్యమవుతుందా...?

**మిడుతూరు, ప్రభాతవార్త:**

నందికొట్కూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి ఉండగా, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి టీడీపీ తీర్థం పుచ్చుకుంటాడా లేదా... చేరికకు చెక్ పడిందా...? ఒకవేళ బైరెడ్డి టీడీపీలో చేరితే ఎవరికి చెక్ పడనుంది. లేదా కలిసి ఉంటారా, తెలుగుదేశం పార్టీ అధిష్టానం నేడో రేపో తీసుకోబోయే నిర్ణయంతో నందికొట్కూరు, పాణ్యం, కర్నూలు టౌన్‌లో కొంతభాగం రాజకీయంగా పెను మార్పులు చోటు చేసుకునే పరిస్థితులు నెలకొనబో తున్నాయి. ఎందుకంటే నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి, పాణ్యం నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డిలు ఇన్‌చార్జిలుగా కొనసాగుతున్నారు. అయితే గత కొంతకాలంగా బైరెడ్డి టీడీపీలో చేరికకు సిద్ధపడుతున్నాడనే ప్రచారం ముమ్మరంగా జరుగుతుంది. అయితే నోటిఫికేషన్ నేడో రేపో వస్తుంది అనుకుంటున్న బైరెడ్డి చేరికలో జాప్యం జరుగుతుంది. ఒకవేళ బైరెడ్డి టీడీపీ చేరికకు చెక్ పడిందా అనే ప్రచారం కూడా అక్కడక్కడ చర్చించుకోవడం జరుగుతుంది. ఎందుకంటే సమకాలిక రాజకీయాలకు ఆయన ముక్కుసూటి రాజకీయాలకు పొంతన కుదరలేని పరిస్థితి. ప్రస్తుత రాజకీయాలకు ఆయన సర్దుకుపోగలడా అనే విషయంపై కూడా చర్చ జరుగు తుంది. మరోవైపు బైరెడ్డి మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో టీడీపీ చేరిక కోసం పాణ్యం నియోజకవర్గంలోని హుసేనాపురం సమీపంలో భారీ ఎత్తున బహిరంగ సభ కోసం ఒక ప్రాంతం చదును చేస్తున్నారని..

• వివరాలు 2లో

## వైసీపీ అరాచకపాలనకు.. అంతం..!

**- ఆళ్లగడ్డలో భారీ బహిరంగసభకు ఏర్పాట్లు పూర్తి**
**- మాజీ మంత్రి అఖీల ప్రియ**



**ఆళ్లగడ్డ, జనవరి 8, ప్రభాతవార్తః**

వైసీపీ పాలనను అంతమొందించేందుకు ఆళ్లగడ్డలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు భారీ బహిరంగ సభను జనసేన పార్టీ మద్దతుతో నిర్వహిస్తున్నామని మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ పేర్కొన్నారు. సోమవారం స్థానిక బిబిఆర్ స్కూల్ ఎదురుగా సభాస్థలం ఏర్పాట్లను భూమా అఖీల ప్రియ, టిడిపి యువ నాయకులు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డిలు పరిశీలించి పూర్తిచేశారు. ఈసందర ్భంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గం నుండి సుమారు 50 వేల మంది సభకు హాజరవుతారని జిల్లా నలుమూలల నుండి అయా నియోజకవర్గాల నాయకుల వెంట జనాలు తండోపతండాలుగా తరలివస్తారన్నారు. ప్రజల సౌకర్యార్థం సభాస్థలంలో రెండు అంబులెన్స్ లను, డాక్టర్లను, సిబ్బందితో పాటు అన్నివసతి ఏర్పాట్లను చేశామని అన్నారు. టిడిపి జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. అనంతరం జనసేన పార్టీ తాలూక సమన్వయకర్త మైలేరి మల్లయ్య మాట్లాడుతూ ఆళ్లగడ్డలో టిడిపి జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు భారీ బహిరంగసభకు జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అరాచకపాలనను అంతమొందించడం కోసం టిడిపి, జనసేన పార్టీలు ఏకమయ్యాయన్నారు. అందరు ఈసభలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈకార్య క్రమంలో కౌన్సిలర్ ఉశేన్‌బాష, అర్ల నాగశ్రీనివాసులు, జనసేన నాయకులు సీనియర్ న్యాయవాది సుబ్బరామిరెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# "నిజం గెలవాలి" కార్యక్రమం విజయవంతం చేయాలి



**కర్నూలు న్యూసిటి, జనవరి 8, ప్రభాతవార్తః**

నిజయం గెలవాలి కార్యక్రమంలో పాల్గొను నిమిత్తం టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు కుమార్తె, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరీ ఈనెల 9, 10 తేదిల్లో కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారని కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కుట్ర పూరితంగా గత సంవత ్సరం సెప్టెంబరు 9న నంద్యాల్లో సిఐడితో చంద్రబాబు అరెస్టుతో మనోవేధనకు గురై రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు గుండెపోటుతో మృతి చెందారు. కర్నూలు జిల్లాలో కూడ మృతిచెందారని అలాంటి వారి కుటుంబాలకు అండగా నేనున్నానని నారా భువనేశ్వరీ ముందుకు వచ్చి వారికి ఓదార్పునందించనున్నారు. 9న కోడుమూరు, పత్తికొండ నియోజకవర్గాలు, 10న మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాల్లో పర్యటనలుంటాయని బిటి నాయుడు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు కార్యకర్తల కోసం పాటుపడుతుందని గతంలో కూడ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రమాదవశాత్తు గానీ, రాజకీయ కక్షల కారణంగా గానీ మరణిసే అలాంటి వారి కుటుంబాలను టిడిపి కార్యకర్తల సంక్షేమ నిధి నుండి అదుకోవడం జరుగుతుందన్నారు. అలాంటి వారి పిల్లల విద్యాభివృద్ధికై ఎన్‌టిఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా విద్యనందిస్తున్నారని గుర్తుచేశారు. ఈకార్యక్రమాలను టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాల్సిందిగా బిటి నాయుడు కోరారు. కార్యక్రమంలో నంద్యాల నాగేంద్ర, కెఇ జగదీష్, యస్ అబ్బాస్, పి రాజు, హనుమంతరావు చౌదరి, ఎస్ షెక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్పందనకు 124 ఫిర్యాదులు

**కర్నూలు, జనవరి 08, ప్రభాతవార్త :**

కర్నూలు టు టౌన్ పోలీసుస్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి. సర్కార్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహిం చారు. స్పందన కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 124 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి. సర్కార్ హామీ ఇచ్చారు. ఈ స్పందన కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసులు, సిఐలు పాల్గొన్నారు.



## హత్య కేసులు.. వీడేనా..!

- గతంలో జరిగిన హత్య కేసులో పురోగతి సాధించలేని పోలీసులు..
- పెండేకల్ ఆర్ఎస్‌లో ఏడాది కాకమునుపే రెండవ హత్య కేసు నమోదు
- హత్యలు,అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన పెండేకల్ ఆర్ఎస్
- ఆందోళనలో గ్రామప్రజలు..






**తుగ్గలి, జనవరి 8, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని పెండేకల్లు ఆర్ఎస్‌లో శనివారం రాత్రి వైకాపా ఎమ్మెల్సీ పోతుల సునీత సోదరుడు పూజారి రాము హత్యకు గురికావడం జరిగింది. అయితే తుగ్గలి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెండేకల్లు ఆర్ఎస్ నందు ఈ హత్య రెండవది. గత ఏడాది మార్చి మాసంలో పెండేకల్ రైల్వేస్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి హత్యకు గురైనట్లు తుగ్గలి పోలీస్ స్టేషన్ నందు పోలీసులు నమోదు చేశారు. అయితే ఆ కేసును పోలీసులు ఏడాది కావస్తున్నా నేటికీ పురోగతి సాధించలేకపోయారు. అయితే ఈ హత్య కేసు కూడా పోలీసులకు సవాల్‌గా మారింది. దీంతో పెండేకల్ ఆర్ఎస్‌లో ఎన్నడూ లేని విధంగా హత్యలు జరుగుతుండ డంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఇదిలా ఉంటే గ్రామప్రజలు మాత్రం ఈ ఘటనను గురించి నింధితులను పోలీసులు పట్టుకుంటారా..? లేదా.. గతంలో జరిగిన హత్యలానే మిస్టరీగా మిగిలిపోతుందా..? అంటూ పలు విధాలుగా చర్చించుకుంటున్నారు. అదిలా ఉంటే పెండేకల్ ఆర్ఎస్‌లో అసాంఘిక కార్యకలాపాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. దీంతో హత్యలు పెరిగిపోతున్నాయి. పెండేకల్లు ఆర్ఎస్‌లో కొంతమంది దుకాణ దారులు చిరు వ్యాపారాలు చేస్తూ అందులో విచ్చలవిడిగా కర్ణాటక, తెలంగాణ మద్యంను జోరుగా విక్రయిస్తున్నారు. ఈ విషయం పోలీసులకు తెలిసినప్పటికీ పోలీసులు మాత్రం మద్యం అరికట్ట డంలో పూర్తిగా విఫలమయ్యారు. మద్యం వ్యాపారుల నుండి కొంత మంది పోలీసులు మామూళ్ల వసూళ్లకు పాల్పడుతూ, మద్యం షాపులపై దాడులు చేసేందుకు పోలీసులు వెళ్లేలోపు కొంతమంది పోలీసులు మద ్యం విక్రయదారులకు ముందుగానే సమాచారం అంది స్తున్నారని గ్రామస్తులు చెవులు కొరుక్కుంటున్నారు. దీంతో వారి వ్యాపారం మూడు పువ్వులు..ఆరు కాయలుగా.. కొనసాగుతుంది. మద్యం విక్రయాలను అరికట్టాల్సిన పోలీసులు చేసేదేమీ లేక తూతూ మంత్రంగా మద్యం దుకాణాలపై దాడులు చేసి చేతులు దులుపు కుంటున్నారు. దీంతో పెండేకల్లు ఆర్ఎస్‌లో అసాంఘిక కార్యకలాపా లకు అడ్డాగా..హత్యలకు నిలయంగా మారింది. ఈ హత్యలను పోలీసులు చేధించడంలో సఫలం అవుతారా..? లేక విఫలం అవుతారా..? వేచిచూ డాలి మరి అంటూ పలువురు గ్రామస్తులు మాట్లాడుకుంటున్నారు.

## కేంద్రప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించడమే ప్రభుత్వలక్ష్యం - ఎంపి ఈరన్న కడాడి

**పగిడ్యాల, జనవరి 8, ప్రభాతవార్త**

కే ంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కర్ణాటక ఎంపి ఈరన్నకడాడి అన్నా రు. నంద్యాల జిల్లా పగిడ్యాలలోసోమవారం ఏపిమోడల్ స్కూల్‌లో వికసిత్ భారత్ సంకల్పయాత్రలో కార్యక్ర మాన్ని ఎంపిఈరన్న కడాడి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగ్గా కర్ణాటక ఎంపి ఈ రన్న కడాడి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో భాగంగా పేద బడుగు అట్టడుగు వర్గాలకుచేయూత, రైతుసంక్షేమానికి బరోసా కింద వారి ఖాతాలో డబ్బులు జమచేయడం, జగ్జీవన్‌మిషన్ పథకం కింద ఇంటింటికి మంచినీటి సరఫరాచేసేందుకు కొళ్ళాయిల ఏర్పాటు, అటల్ బిహారివాజ్‌పేయి యోజనా పెన్షన్‌సౌకర్యం, మొదలగు పథకాలను కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టి అర్హులందరికీ అందించడం జరుగుతుంద న్నారు. అందినవారికి ఏవి ధంగా ఉపయోగపడు తున్నాయి, అందనివారికి తక్షణమే అధికారులతో మాట్లాడి అర్హులందరికీ అందించడం ముఖ్యఉద్దేశ్యం



వికసిత్ భారత్ సంకల్పయాత్ర ఆద్వర్యంలో నిర్వహి ంచడం జరుగుతుందనీ ఎంపి ఈరన్న కడాడి అన్నారు. నంద్యాలజిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి సబరి మాట్లాడుతూ దేశంలో 50కోట్లమందికి కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుతున్నా యన్నారు. దేశంలో 50రోజుల నుండి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనీ, దేశం మొత్తమేకాకుండా మన అంధ్రప్రదేశ్‌లో గ్రామగ్రామానికి వికసిత్ భారత్ సంకల్పయాత్రకార్యక్రమంనిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కర్ణాటక రాష్ట్రం నుండి ఎంపి ఈరన్న కడాడి నంద్యాల జిల్లా పగిడ్యాలకు రావడం విశేషం, కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయంటే ప్రధానమంత్రి నరేంద్రమోడి గొప్పదనం అనీ బిజెపి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డిడ శబరి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డాక్టర్ అదినారాయణ, సుబ్బారెడ్డి, సుంక న్న, మాజీ జెడ్పీటిసి నాగేశ్వరావు, జయరాఘవ నాయుడు, రవికుమార్‌రెడ్డి, సురేష్, స్వామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**పగిడ్యాల ప్రాథమిక వ్యవసాయ కేంద్ర సిఈఓ తో ప్రధాని ముఖాముఖ :** ఏపిమోడల్‌స్కూల్‌లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో అగ్రికల్చ ర్ఇన్ ప్రాస్ట్రక్చర్ ఫండ్ స్కీం ఉపయోగించుకున్నా బెనిపిషరిగా పగిడ్యాలప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను ఎంపిక చేసి ప్రధానమంత్రితో ముఖాముఖగా ఆన్‌లైన్‌లో ద్వారా కార్యక్రమం జరిగింది. పిఎం కార్యక్రమాల గురించి సిఈఓ సేక్ ఖాజామోహినుద్దిన్...

2లో

## అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం.. ప్రయోగించడం దారుణం

**ఆదోని, జనవరి 8, ప్రభాతవార్త :**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగించడం దారుణమని తెదేపా మాజీ ఇంచార్ జ్ గుడిసె కృష్ణమ్మ అన్నారు. పట్టణంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు చేస్తున్న ధర్నాకు సోమవారం టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రతిపక్ష హోదా ఉన్నప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీలపై కపటి ప్రేమ చూపుతూ మీకు ఖచ్చితంగా తెలంగాణ కంటే రూ.1000లు ఎక్కువ జీతం పెంచుతామని హామీ ఇస్తూ వాళ్ల తలపై నిమురుతూ ఇప్పుడు ముఖ్యమంత్రి హోదాలో వాళ్ల తలపై బస్మాసుర అస్త్రాన్ని పెట్టాడన్నారు. అంగన్‌వాడీలు అడుగుతున్న న్యాయమైన డిమాండ్లను తీర్చలేని జగన్ తక్షణమే రాష్ట్రంలో ఉన్న అంగన్‌వాడీ అక్కచెల్లెమ్మలందరికి క్షమాపణ చెప్పి వెంటనే ముఖ్యమంత్రి పదవి నుండి తప్పుకోవాలని డిమాండ్ చేశారు.



## మళ్లీ పెరిగిన కోవిడ్ 3 పాజిటివ్ కేసులు..!

**కర్నూలు అర్బన్, జనవరి 8, ప్రభాతవార్తః**

కర్నూలు సర్వజన వైద్యశాలలో రోజు రోజుకు నిదానంగా పెరుగుతూ ప్రజలను, డాక్టర్లను భయానికి గురిచేసు ్తన్న కోవిడ్ పాజిటివ్ కేసులు గడిచిన 24 గంటల్లో 67 మందికి పరీక్షలు చేయగా 3 కోవిడ్ పాజిటివ్ కేసులు వచ్చినట్లు డాక్టర్లు తెలిపారు. గత వారం రోజులుగా 1 కంటే మించి రాని పాజిటివ్ కేసులు సోమవారం 3 పాజిటివ్ కేసులు వచ ్చనందుకు భయపడాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. ఆసుపత్రికి వచ్చే ప్రజలు తప్పనిసరిగా మాస్క్, శానిటైజరు పెట్టుకొని దూర దూరంగా ఉండాల్సిందిగా డాక్టర్లు హెచ్చరిస్తు న్నారు. ఆసుపత్రికి పెషెంట్లు వారి సహాయకులు వచ్చినవాళ్లు నిర్లక్ష్యంగా ఉంటే కోవిడ్ పెరుగుతుందని హెచ్చరించారు.



## కొత్తశిద్ధేశ్వరం రోడ్డు నిర్మాణం పూర్తి కాకముందే.. అవినీతి పగుళ్లు..!

**జూపాడుబంగ్లా, జనవరి 8, ప్రభాతవార్త**

ప్రజలకు నాలుగు కాలాలపాటు సేవలందిం చాల్సిన రహదారుల నిర్మాణంలో కాంట్రాక్టర్ సొంత లాభం చూసుకుంటున్న తీరు విమర్శలకు తావిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ..అందునా అధికార పార్టీ అండదండలు.. కోట్లాది రూపాయల వ్యయం.. నాణ్యత పాటించకపోవ డంతో రోడ్డు నిర్మాణం పూర్తికాముందే అడుగడుగునా పగుళ్ల దర్శినమిస్తున్నాయి. మెగా కంపెనీ ఆధ్వర్యంలో ఏపిఆర్ఆర్ఆర్ నిధులు 5 కోట్ల రూపాయల వ్యయంతో పారుమంచాల నుండి కొత్తశిద్ధేశ్వరం గ్రామం వరకు 5 కిలో మీటర్ల సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. రోడ్డు నిర్మాణం 2.4 కిలో మీటర్ల వరకు పూర్తైంది. రోడ్డు నిర్మాణంలో నిబంధనలు పాటించకుండా కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరించినట్లు స్థానికులు వాపోతున్నారు. ఒక పక్క సిసి రోడ్డు నిర్మిస్తుంటే. మరో పక్క రోడ్డు దుస్థితికి అద్దం పడుతోంది. రోడ్డు పగుళ్ల కనపడకుండా మట్టి కప్పిపుస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవ డింది. క్వాలిటీ కంట్రోల్ శాఖ అధికారుల నామ మాత్రం తనిఖీలు.. ఇంకేముంది.. పదికాలాల పదిలంగా ఉండాల్సిన రోడ్డు నిర్మాణంలో నాణ్యత డొల్లతనం.. అవినీతి మయం కని ్ప స్తోంది. రోడ్డుకు ఇరువైపుల గ్రావెల్‌తోలి బర్మ్‌లను పూర్తి చేయాల్సి వుండగా తూతూమంత్రంగా గ్రావెల్ వేసి చదును చేయడంతో రోడ్డు సైడ్లు దెబ్బతింటున్నాయి.

**కొత్తశిద్ధేశ్వరం రోడ్డు పగుళ్లు ఇచ్చింది వాస్తవమే..**

: పారుమంచాల నుండి కొత్తశిద్ధేశ్వరం వరకు నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు పగుళ్లు ఇచ్చింది వాస్తవమేని డిఈ లక్ష్మినారాయణ సోమవారం ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటామన్నారు.



## కేంద్రప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించడమే ప్రభుత్వలక్ష్యం - ఎంపి ఈరన్న కడాడి

**(మొదటి పేజీ తరువాయి ) :** అడిగారు. సంఘం 1921లో స్థాపించారనీ 5600సభ్యులు ఉన్నారనీ, కిసాన్ కార్డుల ద్వారా వారికి గొర్రెలు, పాడిగేదెలు, ట్రాక్టర్లు ఇతరరుణాలు ఇవ్వడం జరుగు తుందన్నారు. ల్యాండ్ డెవలప్‌మెంట్‌కోసం రుణాలు చిరువ్యాపారస్తులకు జెఎల్ రుణాలు ఇస్తున్నామనీ తెలిపారు. ప్రధానమంత్రి ఈ పండు ఎలా తెలిసింది ఎంత వచ్చింది ఏమి చేశారనీప్రశ్నించారు.ఎఐఎఫ్ ఫండ్ ఏపిసిఓబి,డిసిబి ద్వారా తెలిసిందనీ, డిసిబిప్రోద్బలంతో మాకు రూ.3కోట్ల 15లక్షలు రుణం మంజూరైందనీ దీనిని ఉపయోగించిమండల పరిధిలో 5గోడౌన్లు నిర్ మించామనీ తెలిపారు. పిఎం నాబార్డు గురించి అడుగగా సొసైటీ ద్వారా గత మూడు సంవత్సరాల నుండి వీటి గురించి రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పిఎం ఈ మధ్య రైతులు సాంప్రదాయ ఎరువులు వాడుతున్నారా,లేక రసాయనిక ఎరువులు వాడుతున్నారాదీనివల్ల భూమి చచ్చుబడిపోతుందనీ ఇలానే కొనసాగితే మన మట్టి పండటానికి పనికిరాకుండా పోతుందనీ అన్నారు. దీనివల్ల దేశంలో ఆర్థికపరిస్థితి క్షీణిస్తుందనీ పిఎం తెలిపారు. ఈకార్యక్రమంలో కర్ణాటక ఎంపి ఈరన్న కడాడి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మెన్ పాపిరెడ్డి,నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ మన్‌జీర్ జిలాని సామూన్, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు చైర్మెన్ ఎస్‌వి.విజయమనోహరి, జిల్లా వ్యవసాయ సలహాబోర్డు చైర్మెన్ వంగాల భరత్‌కుమార్‌రెడ్డి, కేంద్ర డిప్యూటీ సెక్రెటరి లలిత్ కుమార్ , ఎంపిపి మండ్ల మల్లమల్లేశ్వరి, జెడ్పీటిసి పుల్యాల దివ్య,సర్పంచ్ పెరుమాల శేషన్న,డిపిఓ మంజువాణి, డిసిఓ వెంకటసుబ్బయ్య, ఆర్‌డిఓదాసు, డిఎంహెచ్ఓ వెంకట రమణ,తహశీల్దార్ భారతి,ఎంపిడిఓ బివి.రమణ,ఎంఈఓ -1,2పి.సుభాన్,మురళీమోహన్‌రెడ్డి ,సిడిపిఓ కోటేశ్వరమ్మ, వైద్యాధికారి డాక్టర్ మోహన్, ప్రాథమిక వ్యవసాయ పరపతిసంఘం చైర్మెన్ సిరిగిరి రామచంద్రారెడ్డి, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ సుజన, జిల్లా,మండల స్థాయి అధికారులు రైతులు,మహిళలు పాల్గొన్నారు.

## చేరికలతో ఎవరికి చెక్....?

**(మొదటి పేజీ తరువాయి ) :** ఈనెల 15వ తేదీన దాదాపు బైరెడ్డి టీడీపీ చేరికకు రంగం సిద్ధమయ్యిందనే ప్రచారం జరుగుతుంది. ఇది ఇలా ఉంచితే బైరెడ్డి, గౌరు ఇరువురి మధ్య ఒకప్పుడు పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు. ఇప్పుడు గౌరు వెంకటరెడ్డి, గౌరు చరితారెడ్డిలు టీడీపీలోనే ఉన్నారు. మరి బైరెడ్డి టీడీపీ చేరికను గౌరు సమర్థిస్తున్నారా...? గౌరు బైరెడ్డి చేరికను అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు కూడా ప్రచారం జరుగుతుంది. రాజకీయాల్లో దేనిని ఊహించలేం. బైరెడ్డి టీడీపీ తీర్థం పుచ్చుకుంటే రాజకీయంగా ఏ స్థానంలో ఎవరికి చెక్ పడనుంది..? గౌరు చరితారెడ్డి గతంలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏరాసు ప్రతాపరెడ్డి, ప్రస్తుత అధికార పార్టీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిలను ఓడించిన చరిత్ర ఉంది. వారికున్న పట్టును తక్కువ అంచనా వేయడం అవివేకం అవుతుంది. మరి బైరెడ్డి పాణ్యం అసెంబ్లీ బరిలో దిగనున్నాడా.... అదే జరిగితే మరి గౌరు పరిస్థితి ఏమిటి..? టీడీపీ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుంచి గౌరు కుటుంబం పార్టీని భుజాన వేసుకొని ఊపిరి పోస్తుంది. మరి టీడీపీ అధిష్టానం ఎవరి రాజకీయ భవిష్యత్‌కు చెక్ పెట్టబోతోంది. ఇప్పటివరకు రాష్ట్రంలో వైకాపా, టీడీపీ పార్టీలు ప్రధానంగా ఉన్నాయి. ఏదైనా మార్పులు, చేర్పులు ఏ పార్టీల మధ్య చేరికలు ఉండేవి. ఇష్టం లేకున్నా సర్దుకుపోవాల్సిన పరిస్థితి ఉండేది. అయితే ఇప్పుడు జాతీయ పార్టీ కాంగ్రెస్ పార్టీ వదిలిన బాణంలా షర్మిల దూసుకు వస్తుంది. ఈ మార్పుల చేర్పుల్లో ఆమె దృష్టి పెట్టి తమ పార్టీ బలోపేతం కోసం కసితో పనిచేసే దిశగా అడుగులు వేస్తుంది. ఎందుకంటే బైరెడ్డి, గౌరు కుటుంబాలు గతంలో కాంగ్రెస్ పార్టీలో రాజకీయాలను నడిపిన వారే. కనుక ఎవరైనా ఆచి తూచి అడుగువేసి జాగ్రత్తగా సరైన నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయన్న వాదన వినపడుతుంది. ఎందుకంటే వీరు ఇరువురికి వైకాపా పార్టీపై దృష్టి లేదు. బైరెడ్డి టీడీపీ చేరికపై గౌరు కుటుంబం తమ కష్టానికి తగిన ఫలం దక్కుతుందన్న సమయంలో ఇలా ఉడుకుతున్న రాజకీయం చల్లారాలంటే ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

## తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోతే ఇంటికి సాగనంపుతాం

**పత్తికొండ, జనవరి8, ప్రభాతవార్త:** పత్తికొండ నియోజకవర్గంలోని తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోతే నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీదేవిని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపుతామని సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య,టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కె.ఇ.శ్యాంబాబు,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు,ఎమ్మార్పీఎస్ రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌లు హెచ్చరించారు.సోమవారం అఖిలపక్ష నాయకులు పత్తికొండ పట్టణంలోని గెస్ట్‌హౌస్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో పశ్చిమ ప్రాంతమైనటువంటి తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు.తుగ్గలి మండలంలో అన్ని గ్రామాల్లో సాగుచేసిన పంటలు వర్షాభావం వల్ల ఎండిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో 400 మండలాలు కరువు పరిస్థితులు ఉంటే కేవలం 103మండలాలను కరువు మండలాలు ప్రకటించడం దారుణమన్నారు.తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల కారణంగా కరువుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికి రైతులను ఆదుకోవడంలో రాష్ట్రంలో వ్యవసాయశాఖ ఘోరంగా విఫలం చెందిందన్నారు.నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో అఖిలపక్ష నాయకులు నబీరసూల్,సుల్తాన్,గురుదాస్,కారుమంచి, తిరుపాల్‌నాయుడు, తిమ్మయ్య చౌదరి,రంగారెడ్డి,భాస్కర్‌రెడ్డి,వెంకటేశ్వరరెడ్డి, రాజశేఖర్,అల్తాఫ్,మునినాయుడు,ఎద్దులదొడ్డి శ్రీనివాసులు,గురుమూర్తి,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు హలిగేరలో నారా భువనేశ్వరి పర్యటన

**ఆస్పరి, జనవరి 8, ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో నేడు సాయంత్రం నారా భువనేశ్వరి పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి మండల కన్వీనర్ పరమారెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండల పరిధిలోని హలిగేర గ్రామంలో నేడు మంగళవారం సాయంత్రం నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి అనే కార్యక్రమానికి హలిగేర గ్రామానికి వస్తున్నారన్నారు. కావున ఆరు మండలాల టిడిపి కన్వీనర్లు,కార్యకర్తలు,తాలుక,మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు,వివిధ హోదాల్లో ఉన్న పార్టీ సీనియర్ నాయకులు,యువత,టిడిపి అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

## 11న పగిడిరాయికి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి రాక..

**తుగ్గలి, జనవరి 8, ప్రభాతవార్త :** మండల పరిధలోని పగిడిరాయి గ్రామానికి ఈ నెల 11న కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మాండివియా వస్తున్నట్లు జిల్లా పరిషత్ సిఈఓ నర్సిరెడ్డి తెలిపారు. సోమవారం జడ్‌పిసిఈఓ నర్సిరెడ్డి తహశీల్దార్ రవి,ఎంపిడిఓ సావిత్రిలతో కలిసి పగిడిరాయి హైస్కూల్ ఆవరణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న వికసిత్ భారత్ సంకల్పయాత్రలో కేంద్రమంత్రి పాల్గొనడం జరుగుతుందన్నారు. అందువల్ల మండల అధికారులు ఈ కార్యక్రమానికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గోపాల్,విఆర్ఓ రంగన్న తదితరులున్నారు.

## ఉచిత గ్యాస్‌లకు ఊపందుకున్న వసూళ్లు

**నందవరం, జనవరి 8, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద దేశవ్యాప్తంగా పేద కుటుంబాలకు స్వచ్ఛమైన వంట ఇంధనాన్ని అందించడమే లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉజ్వల యోజన పథకం ఏర్పాటు చేసింది.అయితే కొంత మంది బడా బహుళ ఈగ్యాస్ కనెక్షన్‌ను అడ్డం పెట్టుకొని ఉచిత గ్యాస్ కనెక్షన్‌కు వసూలు చేపట్టారు. ఈతతంగా మండల పరిధిలోని పులిచింత గ్రామంలో ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ కనెక్షన్లు సుమారు 80 పైబడి నిరుపేదలకు అందనున్నాయి. అందులో కొంత మంది ఒక్కొక్క కనెక్షన్‌కు సుమారు రూ.1000లు వసూలు చేపడుతున్నారని ఆగ్రామంలో ఒకరికొకరు చెవులు కొరుక్కుంటున్నారు. అయితే వసూలు చేయడంలో నిరుపేదలకు పెనుభారంగా మారాయి. ఇదంతా జరుగుతున్నా అధికారులు మాత్రం తమకేమి పట్టనట్టుగా చోద్యం చూస్తున్నారని ప్రజలు అధికారులపై మండిపాటు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని ఈవసూళ్ళలో రాజాలను గుర్తించి ఉజ్వల్ గ్యాస్ నిరుపేద ప్రజలకు నా య్యం చేయాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## రిజిష్ట్రేషన్ లేకుండా వాటర్ ట్యాంక్‌లు లేకుంటే సీజ్ చేస్తాం

**- పెనాల్టీలు చెల్లించినా తిరిగి వాహనాలను అప్పజెప్పం - డోన్ ఎంవీఐ క్రాంతికుమార్**

**బేతంచెర్ల, జనవరి8, ప్రభాతవార్త:** తాగునీటి సరఫరా కోసం ఎలాంటి రిజిస్ట్రేషన్లు లేకుండా వాహనాలు నడుపుతున్న నిర్వాహకులకు డోన్ ఎంవీఐ క్రాంతి కుమార్ సోమవారం కఠినమైన హెచ్చరికలు చేశారు.రిజిస్ట్రేషన్లు లేకుండా వాటర్ ట్యాంక్ వాహనాలను నడిపితే వాటిని సీజ్ చేయడమే కాకుండా ఎలాంటి పెనాల్టీలు చెల్లించినా తిరిగి యజమానులకు వాటిని అప్పగించేదిలేదని తేల్చి చెప్పారు.మొదటిసారిగా వాహనాల తనిఖీల్లో పట్టుబడిన వాటర్ ట్యాంక్‌లకు పెనాల్టీలు విధించి వదిలివేస్తామని ఇక మీదట సీజ్ చేసిన వాటర్ ట్యాంక్ వాహనాలు ఎట్టి పరిస్థితుల్లోను తిరిగి ఇవ్వరన్నా విషయాన్ని నిర్వాహకులు గుర్తించాలన్నారు.వాటర్ ట్యాంక్‌లు నడిపే నిర్వాహకులు రిజిస్ట్రేషన్,ఇన్సూరెన్స్,ఇతర పన్నులు చెల్లించాలని లేనియెడల ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు ఎలాంటి బీమాలు అందే అవకాశం లేదన్నారు.అనంతరం పలు కూడళ్లల్లో వాహనాలను తనిఖీ చేసి ధృవపత్రాలను పరిశీలించడం జరిగింది.వాహన చోదకులకు భద్రత విషయంలో పలు సూచనలు చేయడం జరిగింది.ఆయనతోపాటు సిబ్బంది ఉన్నారు.

## 26వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల సమ్మె

**ఆదోనిలీగల్, జనవరి08, ప్రభాతవార్త:** గత 22 రోజుల నుంచి అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని అంగన్‌వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, ప్రాజెక్టు యూనియన్ నాయకురాలు వరలక్ష్మి, సరోజ, జానకి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె సోమవారానికి 26వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ అంగన్‌వాడీలకు వేతనాలు పెంచకుండా ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం తగదన్నారు. నిత్యవసర ధరలు ఆకాశానికి పెరిగిన సందర్భంలో అంగన్‌వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలని, అలాగే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు రూ.5 లక్షలు గ్రాట్యుటీని అమలు చేయాలని, అంగన్‌వాడీలు సర్వీసులో ఉండి చనిపోయే కారుణ్య నియామకాల ప్రకారం వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలను మానసిక ఒత్తిడికి గురి చేసే అనేక రకాలైన యాప్‌లను తగ్గించాలని, సర్వీసులో ఉండి అంగన్‌వాడీలు చనిపోతే కనీసం మట్టి ఖర్చులకు కూడా ఇవ్వడంలేదని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా అంగన్‌వాడీలకు అమలు చేయడంలేదన్నారు. అలాగే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, డీఏ బిల్లులు ఇతర బకాయిలను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, సీఐటీయూ నాయకులు మహానందరెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, లక్ష్మన్న, రామాంజనేయులు, ఏఐటీయూసీ నాయకులు వీరేష , విజయ్, కాంగ్రెస్ నాయకులు లోకేష్, అంగన్‌వాడీ నాయకురాళ్లు రేణుక, పద్మ, మీనాకుమారి, సోమక్క, సరోజ, గీత, వీరమ్మ, రిజ్వానా, శారద, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు వైభవంగా పల్లకిసేవ

**బనగానపల్లెరూరల్, జనవరి8, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు సోమవారం సందర్భంగా పల్లకిసేవను వైభవంగా నిర్వహించారు.ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకి నందు కూర్చుండజేసి అనంతరం నందిమండపం నందు వేంచేపు చేసి ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు.తదనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ స్వామిఅమ్మవార్ల పల్లకి సేవను శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా నిర్వహించారు.అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి,చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి,ఆలయ అర్చకులు మహేష్‌శర్మ,లోకనాథ్ శర్మ,దేవుడు,సత్యనారాయణశర్మ,రాఘవేంద్ర శర్మ,ఆలయ సిబ్బంది రమేష్‌బాబు,ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి టికెట్ కౌంటర్ వితరణ

**బనగానపల్లెరూరల్, జనవరి8, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి బనగానపల్లె పట్టణానికి చెందిన వస్త్ర వ్యాపారి మారుతి షాపింగ్‌మాల్ యజమాని గుండా రవికుమార్ వారి సోదరులు రూ.1.25లక్షల విలువ గల టికెట్ కౌంటర్‌ను సోమవారం ఆలయ ఈవో రామానుజన్‌కు విరాళంగా అందజేశారు.ఈ మేరకు ఆలయ అర్చకులు దాత కుటుంబ సభ్యులచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి శాలువతో తగు విధంగా సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.టిక్కెట్ కౌంటర్ ప్రారంభోత్సవానికి నంద్యాల జిల్లా తొలి ఆర్యవైశ్య మహిళా మండలి ప్రెసిడెంట్ గుండా నాగసుప్రజ,వాసవి క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ శ్రీరామ సుబ్రహ్మణ్యం,బనగానపల్లె ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ గాధంశెట్టి వేణుగోపాల్,ఆర్యవైశ్య యువజన సంఘం ప్రెసిడెంట్ గుండా మురళీధర్,ఆర్యవైశ్య ప్రముఖులు గుండా శ్రీనివాసులు,జక్కా నాగరాజు,గాధంశెట్టి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మేం గడ్డితిని బతకాలా - అంగన్‌వాడీల ఆవేదన

**చాగలమర్రి, జనవరి8, ప్రభాతవార్త:** గత 27 రోజులుగా నిరవధికంగా అంగన్‌వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం దీక్ష శిబిరంలో నిరవధిక సమ్మె చేస్తుండగా ప్రభుత్వం స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అంగన్‌వాడీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిరసనగా పచ్చిగడ్డి తింటూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఏఐటీయుసీ,సీఐటీయు నాయకులు మాట్లాడుతూ చాలిచాలని జీతాలతో బతుకు జీవనం సాగిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్‌లతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న మా పై కనికరం చూపకుండా ఎస్మా చట్టం ప్రయోగించి భయభ్రాంతులకు గురిచేయడం సబబు కాదన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో తాము గడ్డి తిని బతకాలా అని అంబేద్కర్ సర్కిల్ వద్ద మానవహారంగా ఏర్పడి పచ్చిగడ్డి తిన్నారు.సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ,సీఐటీయు నాయకురాళ్లు చంద్రకళ,హసీనా,ఇందుమతి,సుజాత, సంజమ్మ, రామసుబ్బమ్మ,నాగమణి,గుర్రమ్మ,మేరీ,జ్యోతి,పలు గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు,సహాయకులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా సెమీ సంక్రాంతి వేడుకలు

**చాగలమర్రి, జనవరి8, ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడు గ్రామ సమీపంలో ఉన్న బర్డ్స్ ఉన్నత పాఠశాలలో ఆ సంస్థ అధినేత పాల్‌రాజారావు కుటుంబ సభ్యులు,పాఠశాల హెచ్ఎం సింధూరల ఆధ్వర్యంలో సెమీ సంక్రాంతి వేడుకలను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,విద్యార్థులు ముగ్గులువేసి భోగి మంటలతో నృత్యాలు చేస్తూ వేడుకలు నిర్వహించారు.వేడుకల సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల నృత్య పోటీలు నిర్వహించారు.అనంతరం భోగి మంటలువేసి నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 28 సంఖ్య రూపంలో మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపిన అంగన్‌వాడీ వర్కర్లు

**బేతంచెర్ల, జనవరి8, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా కనీస వేతనం పెంచుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె సోమవారం 28వ రోజుకు చేరుకోవడంతో పాతబస్టాండ్ నందు మానవహారంగా 28 సంఖ్య రూపంలో ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా అధ్యక్షురాలు షేబా రాణి మాట్లాడుతూ ఎన్ని బెదిరింపులకు గురిచేసిన కనీస వేతనం పెంచేవరకు సమ్మెను విరమించుకునేదేలేదన్నారు.ప్రభుత్వం లేనిపోని చట్టాలు చెబుతూ బెదిరింపులకు గురిచేస్తే బెదిరిపోయేదిలేదని న్యాయమైన డిమాండ్ల పై వెంబడే స్పందించి పరిష్కరించాలని ఆమె కోరారు.లేనియెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తాం తప్ప ప్రభుత్వ అధికారుల బెదిరింపులకు బెదిరేదేలేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాళ్లు నాగలక్ష్మి,గుల్జార్‌బీ,మల్లేశ్వరి,రమాదేవి,అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## నగర పంచాయతీ కమిషనర్‌తో జరిపిన చర్చలు విఫలం



**బేతంచెర్ల, జనవరి8, ప్రభాతవార్త:** మున్సిపల్ వర్కర్లు కనీస వేతనం పెంచాలని చేపట్టిన సమ్మెలో భాగంగా బకాయిపడిన మూడు నెలల వేతనాలు చెల్లించాలని నగర పంచాయతీ కమిషనర్ రమేష్‌బాబుతో సీఐటీయు నాయకులు,పారిశుద్ధ్య కార్మికులు సోమవారం జరిపిన చర్చలు విఫలమైనట్లు యూనియన్ నాయకులు తెలిపారు.గత మూడు నెలలుగా నగర పంచాయతీ కార్మికులకు వేతనాలు లేవని వాటి పై ఉన్నతాధికారులతో చర్చించి వెంటనే వేతనాలను విడుదల చేయించాలని సీఐటీయు నాయకులు వై.బి.వెంకటేశ్వర్లు,సంజీవరాయుడు, పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు రంగడు,వేణుగోపాల్ చర్చించగా విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారన్నారు.అయితే నాయకులు సరైన విధంగా స్పందించలేదని చర్చలు విఫలమైనట్లు ఆ యూనియన్‌నాయకులు తెలిపారు.సమ్మెలో పారిశుద్ధ్య కార్మికులు పద్మావతి,రామసుబ్బయ్య,కళావతి తదితరులు పాల్గొన్నారు.

## రిజిష్ట్రేషన్ లేకుండా వాటర్ ట్యాంక్‌లు లేకుంటే సీజ్ చేస్తాం



**బేతంచెర్ల, జనవరి8, ప్రభాతవార్త:** తాగునీటి సరఫరా కోసం ఎలాంటి రిజిస్ట్రేషన్లు లేకుండా వాహనాలు నడుపుతున్న నిర్వాహకులకు డోన్ ఎంవీఐ క్రాంతి కుమార్ సోమవారం కఠినమైన హెచ్చరికలు చేశారు.రిజిస్ట్రేషన్లు లేకుండా వాటర్ ట్యాంక్ వాహనాలను నడిపితే వాటిని సీజ్ చేయడమే కాకుండా ఎలాంటి పెనాల్టీలు చెల్లించినా తిరిగి యజమానులకు వాటిని అప్పగించేదిలేదని తేల్చి చెప్పారు.మొదటిసారిగా వాహనాల తనిఖీల్లో పట్టుబడిన వాటర్ ట్యాంక్‌లకు పెనాల్టీలు విధించి వదిలివేస్తామని ఇక మీదట సీజ్ చేసిన వాటర్ ట్యాంక్ వాహనాలు ఎట్టి పరిస్థితుల్లోను తిరిగి ఇవ్వరన్నా విషయాన్ని నిర్వాహకులు గుర్తించాలన్నారు.వాటర్ ట్యాంక్‌లు నడిపే నిర్వాహకులు రిజిస్ట్రేషన్,ఇన్సూరెన్స్,ఇతర పన్నులు చెల్లించాలని లేనియెడల ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు ఎలాంటి బీమాలు అందే అవకాశం లేదన్నారు.అనంతరం పలు కూడళ్లల్లో వాహనాలను తనిఖీ చేసి ధృవపత్రాలను పరిశీలించడం జరిగింది.వాహన చోదకులకు భద్రత విషయంలో పలు సూచనలు చేయడం జరిగింది.ఆయనతోపాటు సిబ్బంది ఉన్నారు.

## శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు వైభవంగా పల్లకిసేవ



**బనగానపల్లెరూరల్, జనవరి8, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు సోమవారం సందర్భంగా పల్లకిసేవను వైభవంగా నిర్వహించారు. ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకి నందు కూర్చుండజేసి అనంతరం నందిమండపం నందు వేంచేపు చేసి ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు.తదనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ స్వామిఅమ్మవార్ల పల్లకి సేవను శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా నిర్వహించారు.అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి,చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి,ఆలయ అర్చకులు మహేష్‌శర్మ,లోకనాథ్ శర్మ,దేవుడు,సత్యనారాయణశర్మ,రాఘవేంద్ర శర్మ,ఆలయ సిబ్బంది రమేష్‌బాబు,ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## టిడిపి విజయాన్ని ఎవ్వరు అడ్డుకోలేరు

**పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జీ మాండ్ర శివానందరెడ్డి**



**ప్యాపిలి జనవరి8(ప్రభాతవార్త):** రానున్న ఎన్నికలలో టిడిపి విజయాన్ని ఎవ్వరు అడ్డుకోలేరని నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జీ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలంలోని చంద్రపల్లె గ్రామంలో సోమవారం వైకాపాకు చెందిన పది కుటుంబాలు టిడిపిలో చేరాయి. అనంతరం గ్రామంలో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారంటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కచాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వ్యవస్థలను సర్వనాశనం చేసి ప్రజలను కష్టాలు పాలు చేస్తున్న వైకాపా పాలకులకు ప్రజలు తగిన బుద్ధి చెపుతారని హెచ్చరించారు. పనితీరు బాగాలేని ముఖ్యమంత్రి వైఎస్.జగన్ ఎమ్మెల్యేల పనితీరు బాగాలేదని చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని, రానున్న ఎన్నికలలో టిడిపిని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు.

**డోన్‌లో టిడిపిని గెలిపించాలి:** డోన్ నియోజకవర్గంలో టిడిపిని గెలిపించి జెండాను ఎగురవేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జీ ధర్మారం సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావులు పిలుపునిచ్చారు. గ్రామంలో బాబు ష్యూరిటి..భవిష్యత్తుకు గ్యారంటి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి టిడిపి మేనిఫేస్టోలోని ప్రకటించిన ఆరు పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి చేస్తున్నామని చెపుతున్న ఆర్థికశాఖ మంత్రి బుగ్గన చేసిందేమి లేదని ధ్వజమెత్తారు. రోడ్లు వేశామనే వైకాపా నాయకులు గ్రామీణ ప్రాంతాలలో రోడ్లను పట్టించుకోవడం లేదన్నారు. టిడిపికి కంచుకోట అయిన డోన్ నియోజకవర్గంలో టిడిపి విజయం సాధించడం ఖాయమని స్పష్టం చేశారు.

**టిడిపిలో చేరిన వైకాపా కుటుంబాలు:** చంద్రపల్లె గ్రామానికి చెందిన వైకాపా నాయకులు కోటేశ్వరరెడ్డి, సోమేష్‌రెడ్డి, హరినాథరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, పెద్దన్న, చంద్రారెడ్డితో పాటు పది కుటుంబాలు టిడిపి నాయకుల సమక్షంలో టిడిపి తీర్థాన్ని పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి విజయానికి కృషి చేస్తామని ప్రకటించారు. డోన్ నియోజకవర్గంలో టిడిపి జెండాను ఎగురవేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్పీపి ఆర్ఇ.రాఘవేంద్ర, వలసల రామక్రిష్ణ, రామసుబ్బయ్య, లక్ష్మినారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో నిజం గెలవాలి కార్యక్రమాని విజయవంతం చేయాలి



**గోనెగండ్ల జనవరి 8 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిజం గెలవాలి కార్యక్రమం ఈ నెల 10 వతేదీన గోనెగండ్ల మండలంలోని బి.అగ్రహారం,అలువాల,ఎర్రబాడు గ్రామాలలో ఉంటుందని టీడీపీ టౌన్ అధ్యక్షుడు రమేష్‌నాయుడు,మండల ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యానాయుడు,జిల్లా మైనార్టీ సెల్ నాయకుడు బేతాళ బడేసాహెబ్,నూరఅహ్మద్,భారతం రహంతుల్లాలు తెలిపారు.ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బివి జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక టీడీపీ కార్యాలయం నందు పత్రిక సమావేశం నిర్వహించినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సీఎం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక టీడీపీ నాయకులు గుండెపోటుతో మృతి చెందిన వారి కుటుంబాలకు మాజీ సీఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరమ్మ ఈనెల 10వ తేదీన గోనెగండ్ల మండలంలోని మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉండటానికి వస్తున్నారు.కావున గోనెగండ్ల మండల టీడీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని ఈకార్యక్రమాని విజయవంతం చేయాలని మండల టీడీపీ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ చంద్రశేఖర్,ఫకృద్దిన్,జిలానీ, తదితదరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి వల్లే పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధి



**పత్తికొండ, జనవరి8, ప్రభాతవార్త:** మాజీ మంత్రి ఎస్వీ సుబ్బారెడ్డి వల్లనే పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని గ్రామ పంచాయతీ సర్పంచ్ కొమ్ము దీపిక,మాజీ ఎంపిటిసి నెట్టేకల్,వార్డు మెంబర్లు సుంకన్న,పాలబాషా,బండి మస్తాన్,టైలర్ రంగన్న,గుండు మహమ్మద్,రామాంజనేయులు పేర్కొన్నారు.సోమవారం మాజీ మంత్రి ఎస్వీ సుబ్బారెడ్డి జన్మదినం సందర్భంగా వారు ఆయనకు గజమాల వేసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి వర్యులు చేసిన అభివృద్ధి పత్తికొండ నియోజకవర్గంలో ఇప్పటికి ప్రజలకు గుర్తుండిపోయిందని వారన్నారు.పట్టణంలో దాదాపు 150 కుటుంబాలు జీవనోపాధి కల్పించిన వ్యక్తి అని ఆయన వల్లనే పట్టణంలో నాయిబ్రాహ్మణ కాలనీ కూడా ఏర్పాటు చేశారన్నారు.గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిధులు వచ్చేందుకు షాపింగ్‌మాల్ ఏర్పాటు చేసి ఆ షాపింగ్‌మాల్ వల్ల దాదాపు 150 కుటుంబాలు జీవనాధారం పొందుతున్నాయన్నారు.పత్తికొండ నియోజకవర్గంలో ఫ్యాక్షన్ లేకుండా చేసిన వ్యక్తి అని వారన్నారు.ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు,మారు గ్రామాల నుంచి పట్టణానికి చేరుకునే విధంగా రహదారుల ఏర్పాటు చేశారన్నారు.ఆయన పత్తికొండ పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయించారన్నారు.అలాంటి వ్యక్తిని ఎప్పుడు పత్తికొండ నియోజకవర్గ ప్రజలు మరువలేరన్నారు.వారి కుటుంబానికి పత్తికొండ నియోజకవర్గ ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారని తెలియజేశారు.

## రైల్వేలో పనిచేస్తున్న ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



**ఆదోనిలీగల్, జనవరి08, ప్రభాతవార్త;** రైల్వేలో పనిచేస్తున్న ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రైల్వే ఉద్యోగ సంఘం నాయకులు అన్నారు. ఈ మేరకు సోమవారం ఆదోని పట్టణంలో రైల్వేస్టేషన్ ప్రాంగణంలో రైల్వేలో పనిచేస్తున్న ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని కోరుతూ ఆదోని రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ జీసీ ఖందర్‌రెడ్డి, వి.శ్రీనివాసులు, వాసు, దివాకర్, నరసింహులు అన్నారు. ఈ మేరకు వారు చేపట్టిన నిరాహార దీక్షకు ఆదోని కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘం తరపున రైల్వే ఎంప్లాయిస్‌కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆదోని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దేవిశెట్టి ప్రకాష్, ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు జైరామ్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పది సంవత్సరాల్లో భారతదేశంలోని అతి పెద్ద కేంద్ర సంస్థల్లో ఒక్కటైన రైల్వే సంస్థను ప్రయివటీకరణ చేశారన్నారు. ఇందులో పనిచేస్తున్న ఎంప్లాయిస్‌కు పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేశారన్నరు. అలాగే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రైల్వే బడ్జెట్‌ని ప్రత్యేకంగా ఉండేదని, నేడు నరేంద్రమోదీ ప్రభుత్వంలో ఆ విధానానికి స్వస్థి పలికారన్నారు. రైల్వేలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నరు. ఈ కార్యక్రమంలో రైల్వే ఎంప్లాయిస్ రవి, విజయ్, నరసింహా, కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బి.తాయన్న, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నెట్టేకల్, హనుమంతు, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఖలందర్, మహబూబ్‌బాషా, నాయకులు శేఖర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నిజం గెలవాలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆకే పోగు ప్రభాకర్**



**కోడుమూరు, జనవరి 8, ప్రభాత వార్త :** కోడుమూరు నియోజకవర్గంలో ఈ నెల 9వ తేదిన నిర్వహించే నిజం గెలవాలి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ఆకే పోగు ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంపై స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి,టీడీపీ జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై ఎలాంటి నేరారోపణ లేకుండా 53 రోజుల పాటు జైలులో ఉండేలా వైకాపా చేసిన కుట్రలు ఏ ఒక్కటీని నిరూపించలేక పోయ్యారన్నారు. ఈ కుట్రల ఫలితంగా టీడీపీ కుటుంబంలో ఉన్న పార్టీ అభిమానులు ఆత్మాభిమానంతో తీవ్ర మనస్థాపనతో రాష్ట్ర వ్యాప్తంగా 175 మంది మృత్యు పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల సంరక్షణ కోసం ఓదార్పు యాత్రను రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు నారా భువనేశ్వరీ నిర్వహిస్తున్నారన్నారు. ఈ యా త్రలో భాగంగా నియోజకవర్గంలోని గూడూరు మండలంలోని ముగ్గురు,కోడుమూరు మండలంలో ఒకరు మృతి చెందారని వారి కుటుంబాలను ఓదార్చేందుకు ఇక్కడకు వస్తున్నారని చెప్పారు. ఈ యాత్రను మంగళవారం గూడూరు మండలం పెంచికలపాడు గ్రామం నుంచి ప్రారంభం అవుతోందన్నారు. ఆ తరువాత గూడూరు,కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామం వరకు కొనసాగుతుందని, అక్కడి నుంచి కోడుమూరు మీదుగా పత్తికొండ నియోజకవర్గంకు వెళ్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి టీడీపీ నాయకులు,కార్యకర్తలు భారీగా తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి సి.బి లత,మండల టీడీపీ కన్వీనర్ కోట్ల కవితమ్మ,టీడీపీ శ్రేణులు కె.మధుసూదన్‌రెడ్డి, కె.యి మల్లికార్జునగౌడ్,గోపాల్ నాయుడు,జులకల్ సుధాకరరెడ్డి,సుందర్‌రాజు,అమడగుంట్ల వెంకటేష్,ఇ.రవీంద్రగౌడ్,లింగం చిన్న లక్ష్మయ్యశెట్టి,శ్రీనివాసలు నాయుడు,ఎల్లప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీకి రాజీనామా చేసిన జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పోతిరెడ్డి



**బనగానపల్లె, జనవరి8, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు.సోమవారం బనగానపల్లె పట్టణంలో మీడియా సమావేశం నిర్వహించి తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి ప్రకటించారు.గత కొంత కాలంగా తెలుగుదేశం పార్టీలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి తనను తీవ్రంగా అవమానించారని పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ,తన సమీప బంధువు బీసీ జనార్ధన్‌రెడ్డి గెలుపు కోసం ప్రాణాలకు తెగించి కృషి చేశానని అయినా పార్టీలో నన్ను అవమానించడం బాధగా ఉందన్నారు.టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీలో పనిచేస్తున్నానని గతంలో కోవెలకుంట్ల మాజీ ఎమ్మెల్యే దివంగత కర్రా సుబ్బారెడ్డి గెలుపు కోసం సైతం ఎంతో కృషి చేశానన్నారు.ఇటీవల బనగానపల్లె నియోజకవర్గంలో టీడీపీలో జరుగుతున్న పరిణామాలు నన్ను ఎంతగానో బాధించాయని అందుకు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.ఇటీవల కొద్ది రోజుల క్రితం తన సొంత గ్రామమైన కొలిమిగుండ్ల మండలంలోని బెలుం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారని కనీసం తనకు మాట మాత్రమైనా చెప్పకుండా తన గ్రామంలో కార్యక్రమం చేపట్టడం తీవ్రంగా కలిచివేసిందన్నారు.రాయల్టీ సమస్య పై తేదేపా ఆధ్వర్యంలో నిర్వహించిన గనుల యజమానుల నిరసన దీక్షకు సైతం తనను దూరంగా పెట్టారని వాపోయారు.బనగానపల్లె నియోజకవర్గంలో అత్యంత విస్తీర్ణంలో గనుల లీజులు కలిగిన వ్యక్తిని అయినప్పటికి తనకు ఆహ్వానం లేదన్నారు.ఎంతో కాలంగా తెలుగుదేశం పార్టీలో తనకు అవమానాలు జరుగుతున్నాయని ఇక కొనసాగే పరిస్థితి లేదని పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.త్వరలోనే నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పర్యటించి తన అభిమానులు, కార్యకర్తలు,తన బంధువులు, సన్నిహితులతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని పోతిరెడ్డి వెంకసుబ్బారెడ్డి వెల్లడించారు.కాగా పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి రాజీనామా బనగానపల్లె టీడీపీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## మాజీ ఎంపీ భూమా నాగిరెడ్డి జయంతి



**ఆళ్లగడ్డ, జనవరి 8, ప్రభాతవార్త:** మాజీ ఎంపీ భూమానాగిరెడ్డి 60వ జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని భూమా ఘాట్ వద్ద దివంగతులు భూమా నాగిరెడ్డి, శోభానాగిరెడ్డిల చిత్రపటాలకు మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ యువ నాయకులు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి, భార్గవ్‌రాంలు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భూమా నాగిరెడ్డి చేసిన సేవలకు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారన్నారు. ఆయన ఆశయాలను నెరవేరుస్తు ప్రజాసేవలో ఆయన అడుగుజాడల్లో ముందుకు సాగుతామని వారు తెలిపారు నాగిరెడ్డిపల్లె శేఖర్‌రెడ్డి, న్యాయవాది నరసింహారెడ్డి, రుద్రవరం శేఖర్, పిఆర్వో మోహన్, భూమా అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నష్టపోతున్న ఆటోడ్రైవర్లను ఆదుకోవాలి



**ఆలూరు, జనవరి 8, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామంటుందని ప్రభుత్వం ముందు ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయంగా నెలకు రూ.12వేలు ఇవ్వాలని ఏపి ఆటో,ట్రాలీ డ్రైవర్స్ యూనియన్(సిఐటియు) జిల్లా అధ్యక్షులు డి తిమ్మప్ప,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామిలు డిమాండ్ చేశారు. సోమవారం ఆలూరులో కొత్త బస్టాండ్ నుండి భారీగా ఆటో డ్రైవర్లు సిఐటియు ఆధ్వర్యంలో ప్రధాన రహదారి గుండా నినాదాలతో ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి తహశీల్దార్ రామాంజనేయులుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం సంతోషించదగ్గ విషయమేనని అయితే ఆటోడ్రైవర్లకు నష్ట కలుగకుండ ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలన్నారు. ఆటో డ్రైవర్‌కు నెలకు రూ.12వేలు అందించి,జీఓ 21ని రద్దు చేసి వాహనమిత్ర పథకం రూ.20వేలకు పెంచాలన్నారు. పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు తగ్గించాలని 50ఏళ్ల దాటిన ఆటో డ్రైవర్లకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుంకప్ప,శ్రీనివాసులు,విజయ్,సద్దాం, ఎల్లప్ప,శెట్టి,జానీ,రాముడు,వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలంటే అంత అలుసా..!



**మద్దికెర, జనవరి 8, ప్రభాతవార్త :** అంగన్‌వాడీలంటే ప్రభుత్వానికి అంత అలుసా అని జనసేన నాయకుడు గద్దల శాంతిరాజు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గత 26 రోజులుగా అంగన్‌వాడీ వర్కర్స్, ఆయాలు చేస్తున్నటువంటి నిరసనలు, ధర్నాలపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరించడం సరికాదన్నారు. పిచ్చుకపై బ్రహ్మాస్త్రం చూపిన విధంగా అంగన్‌వాడీ వర్కర్లపై జీఓ 2 ఎస్మాను ప్రవేశపెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. దీనిని ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంగన్‌వాడీల కష్టాలను గుర్తించి జగన్ సర్కార్ వారికి న్యాయం చేయాలన్నారు. ఇకనుండి వైసిపి పార్టీ వారి అరాచకాలను ఆపకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలే వైసిపి పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ప్రజల కోసం జనసేన ఎప్పుడు పనిచేస్తుందని ప్రజల యొక్క సమస్యలను తీర్చడమే జనసేన యొక్క ముఖ్య కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గద్దల రాజు,గద్దల అజయ్‌కుమార్,ఎల్లిపోగుల శివ,బండారు హనుమేష్,మహబూబ్ భాషా,తాలూరు దేవేంద్ర,కాశీ,జనసేన అభిమానులు పాల్గొన్నారు.

## పదవిబాధ్యతలు చేపట్టిన తాలూకా సిఐ




**నంద్యాల క్రైం, జనవరి 8, ప్రభాతవార్త:** నంద్యాల తాలూక సిఐగా సోమవారం ఎన్ శివకుమార్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా సిఐ కలిశారు. సాధారణ బదిలీల్లో భాగంగా చిత్తూరు జిల్లా సత్యవేదు సిఐగా పనిచేస్తు నంద్యాల జిల్లా రూరల్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు.

## శ్రీమఠానికి రూ.9 లక్షలు విరాళం

**మంత్రాలయం, జనవరి 8, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి హైదరాబాద్ భక్తురాలు రూ.9 లక్షలు విరాళం ఇచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు సోమవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు తెలంగాణ రాష్ట్రం,హైదరాబాద్ పట్టణానికి చెందిన ఎన్‌సి.సుగుణ అనే భక్తురాలు శ్రీమఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నదానానికి ఈ విరాళం అందించినట్లు తెలియజేశారు.విరాళం అందించిన భక్తురాలిని మేనేజర్ ఫల,పుష్ప,మంత్రాక్షితలిచ్చి ఆశీర్వదించారు.

## సిసిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ



**చెట్నహళ్ళి(మంత్రాలయం), జనవరి 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామంలో నూతన సిసిరోడ్డు నిర్మాణానికి టిటిడిపాలక మండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి సోమవారం భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా సీతారా మిరెడ్డికి గ్రామనాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు.సీతారామిరెడ్డి మాట్లాడుతూ గడప-గడపకు మన ప్రభుత్వం నిధుల్లో భాగంగా గ్రామంలో సుమారు రూ. 6.50 లక్షలతో సిసిరోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.త్వరితగతిన రోడ్డు పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు.కావున గ్రామప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తెలపాలన్నారు.అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.వీరివెంట వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,సర్పంచ్ ఆంజనేయులు,ఉప సర్పంచ్ వీరనాగప్ప,పిఆర్ఏఈ నరసింహులు మాజీ సర్పంచ్ అల్లింగప్ప,గంగుల మల్లికార్జున,నాగేంద్ర తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ ఉపాధ్యాయులపై వివక్ష తగదు



**ఆదోనిటౌన్, జనవరి08, ప్రభాతవార్త;** మున్సిపల్ ఉపాధ్యాయులపై వివక్ష తగదని ఆంధ్రప్రదేశ్ పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య ఆదోనిశాఖ అధ్యక్షులు అనిల్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్, సీనియర్ నాయకులు దస్తగిరి అన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య నూతన సంవత్సర క్యాలెండర్, గోడ పత్రికలను మున్సిపల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అలీంసిద్ధిఖీ, మల్లికార్జునలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులను ప్రభుత్వం విద్యాశాఖకు అప్పగించినప్పటి నుంచి మున్సిపల్ ఉపాధ్యాయులకు ఎలాంటి మేలు జరగలేదని, ఇప్పటికైనా మున్సిపల్ ఉపాధ్యాయులకు పంచాయతీరాజ్ వ్యవస్థలోని ఉపాధ్యాయుల వలే సమాన అవకాశాలు కల్పించాలన్నారు. నియామకాలు, పదోన్నతులు, బదిలీలు వంటి అనేక అంశాల్లో ప్రభుత్వ, విద్యాశాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం పట్ల మున్సిపల్ ఉపాధ్యాయులు ఆవేదన చెందుతున్నారన్నారు. ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలని, లేదంటే ఉద్యమబాట పట్టాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యదర్శులు కోటన్న, చంద్రమౌళి, మద్దయ్య, బడుగు బసవరాజు, నూరు ఉల్లాక్, చంద్రశేఖర్ శర్మ, రాధమ్మ, అంతుల్ రహింజియా, స్వాతి, శ్వేతాబాయి, ఈశ్వరమ్మ, సుధాకర్, రమేష్‌రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్మా చట్టం..ప్రభుత్వాలకు భస్మాసుర హస్తం..



**కోసిగి, జనవరి 8, ప్రభాతవార్త :** శాంతి యుతంగా న్యాయమైన సమస్యల కోసం గత 28 రోజులుగా దీక్ష చేపట్టిన అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం చూస్తే ఇది రానున్న ఎన్నికలకు భస్మాసుర హస్తంగా మారుతోందని సిఐటియు నాయకులు రాముడు హెచ్చరించారు.. గత నాలుగు వారాలుగా అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె సోమవారానికి 28వ రోజుకు చేరుకుంది.. ముందుగా బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి తమ వినతి పత్రాన్ని అందించారు.. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్సు, హెల్పర్సు యూనియన్ నాయకులు హెప్సిబారాణి, లూసమ్మ, వరలక్ష్మిల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ దీక్షలో సిఐటియు నాయకులు రాముడు మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్సు అత్యవసర విభాగానికి సంబందించిన వారు కానప్పటికీ ఈ చట్టాన్ని ఉపయోగించి వీరి గొంతు నొక్కటం దుర్మార్గపు చర్య అన్నారు.. అంతేకాకుండా వారికి రావాల్సిన కనీస వేతనంలో ఈ నెల 3450 రూపాయలు తగ్గించి వారి బ్యాంకుల్లో వేయటం అనేది చాలా సిగ్గుచేటైన విషయమన్నారు.. రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద మహిళల పట్ల ప్రభుత్వం వివక్ష చూపటం బాధాకరమైన విషయమన్నారు.. నా అక్కలు, చెల్లెల్లు, నా ఎస్సీలు, నా బీసీలు అని మొసలి కన్నీరు కార్చే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బూటకపు మాటలు ప్రజలకు ఇప్పుడు అర్థమవుతుందన్నారు..తమ సమస్యల కోసం పోరాటాలు చేస్తున్న అంగన్‌వాడీ మహిళలపై జీవోలను అడ్డం పెట్టుకుని అణిచివేయటం బాధకరమైన విషయమన్నారు..ఇప్పటికైన ప్రభుత్వం వెంటనే స్పందించి గత కొన్ని రోజుల నుంచి వారు చేస్తున్న న్యాయమైన సమస్యలను పరిష్కారించి ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 2 ను వెంటనే రద్దు చేసి ఎస్మా చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు.. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల కేంద్రాల అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు..

## నోటీసులతో ఉద్యమాన్ని ఆపలేరు..



**మద్దికెర, జనవరి 8, ప్రభాతవార్త :** నోటీసులతో ఉద్యమాన్ని ఆపలేరని యుటిఎఫ్ నాయకుడు ఎంజి నాగరాజు అన్నారు. మండలంలో ఉన్నటువంటి యుటిఎఫ్ నాయకులకు ముందస్తుగా సోమవారం నోటీసులు అందించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి,డిఏ, బకాయిలు,పిఎఫ్,ఏపిజి ఎల్ఐ లోన్లు తదితర అంశాలపై విజయవాడలో ఈ నెల 9,10వ తేదీల్లో 36గంటల ధర్నాకు వెళ్లకుండ మండలంలో ఉన్నటువంటి నాయకులకు నోటీసులు అందించడం ఎంతవరకు సమంజసమన్నారు. నోటీసుల ద్వారా మా ధర్నాను ఎవరూ అడ్డుకోలేరన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట నెరవేర్చకపోతే ఉపాధ్యాయులను ఉద్యమకారులుగా ఈ ప్రభుత్వం తయారు చేస్తుందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శేఖన్న,యుటిఎఫ్ నాయకులు వున్నారు.

## రోడ్డుప్రమాదాలపై అప్రమత్తంగా ఉండండి-ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి



**వెల్దుర్తి, జనవరి8, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని వెల్దుర్తి ఎస్సై పి.చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు.స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ అతివేగం అత్యంత ప్రమాదకరమన్నారు.రోడ్డు దాటు సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని పాదచారులకు ఆయన సూచించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలన్నారు.సెల్‌ఫోన్ మాట్లాడుతూ,మద్యం తాగి వాహనాలు నడుపరాదన్నారు.రాంగ్‌రూట్ ప్రయాణం మంచిది కాదన్నారు. ద్విచక్రవాహనంపై ఇద్దరికి మించి ప్రయాణం చేయరాదన్నారు.ఆటోలలో టాప్‌పై ప్రయాణికులను కూర్చోబెటు ్టకోవద ్దన్నారు.వాహనదారులు తమ వాహనాల ఆర్‌సి,లైసెన్స్ తప ్పనిసరిగా తమ వద్దే పెట్టుకోవాలన్నారు.మైనర్‌లకు వాహనాలు ఇవ్వరాదన్నారు.అలా చేస్తే వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు.మీరు అజాగ్రత్తగా వాహనాలు నడిపే సమయంలో జరిగే ప్రమాదాల వల్ల మీ కుటుంబం రోడ్డున పడాల్సి వస్తుందన్నారు.ఇది గుర్తుపెట్టుకోవాలని వాహనదారులను కోరారు.ఏది ఏమైనా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడిపే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై వాహనదారులకు ఈ సందర్భంగా సూచించారు.

## సర్వమత ప్రార్థనలు చేసిన అంగన్‌వాడీలు

**--జీఓ నెంబర్ 2ను రద్దు చేయాలని డిమాండ్..**



**వెల్దుర్తి, జనవరి8, ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మనస్సు మార్చండయ్యా అంటూ అంగన్‌వాడీలు సోమవారం సమ్మె చేస్తు_న్న ప్రదేశంలోనే సర్వమత ప్రార్థనలు చేశారు. హిందువులు, ముస్లింలు ,క్రైస్తవులు వారి వారి భగవంతులను స్మరిస్తూ వేడుకున్నారు.ఎస్మా చట్టం నోటీసులు ఇవ్వడం చాలా బాధకరమన్నారు.జీఓ నెంబర్2ను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల నాయకులు మాధవస్వామి,వెల్దుర్తి,క్రిష్ణగిరి మండలాల అంగన్‌వాడీల సంఘం నాయకులు ఈదమ్మ,చాందినీ,అంగన్‌వాడీలు వరలక్ష్మీ,విజయలక్ష్మీ,శిరీష,మహబూబ్‌బీ,సరస్వతి, రామలక్ష్మీ,హెబ్సి బా,రేణుక,షమీనా,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిలు సమస్యలను పరిష్కరించాలనీ ఎంపికి వినతి



**పగిడ్యాల, జనవరి 8, ప్రభా తవార్త :** స్థానిక ఏపి మోడల్‌స్కూల్‌లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన కర్ణాటక ఎంపి ఈరన్న కడాడికి సోమవారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు సాజి సాబేగం,రాములమ్మ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భాస్క రెడ్డి అధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. తమ సమస్యలను పరిష్కరించాలనీ 27రోజులుగా నిరవదికసమ్మె కొనసాగిస్తున్నా పరిష్కారానికి నోచుకోలేదనీమీరైనా స్పందించి పరిష ్కరించాలనీ కోరారు. స్పందించిన ఎంపి ఈరన్న కడాడి రాష్ట్రంలోని మంత్రుల దృష్టికి తీసుకెళ్లారనీ అన్నారు.తీసుకెళ్లినామనీ మంత్రులతో తమ యూనియన్‌కు సంబంధించిన నాయకులు చర్చించినాఫలితంలేదనీ వాపోయారు. కేంద్ర శిశుసంక్షేమ శాఖమంత్రి దృష్టికితీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తాననీ అంగన్వాడిలకు ఎంపి ఈరన్న కడాడి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శైలాజ,వెంకటరమణమ్మ, ప్రభాతమ్మ,నాగమణి, వరలక్ష్మి, అంగన్వాడివర్కర్స్ అండ్‌హెల్పర్ కెవిపి నాయకురాలు గంధం ఉశేనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలకు పరిష్కారం వైకాపా ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి**



**నంద్యాల క్రైం, జనవరి 08, ప్రభా తవార్త:** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా సమస్యలకు పరిష్కారం చూపడమే వైకాపా ప్రభుత్వం లక్ష్యమని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నంద్యాలలోని గాంధీనగర్, బొగ్గులైను ప్రాంతాల్లో 206వరోజు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదల కష్టాలను తన పాదయాత్రలో గుర్తించి ఎన్నడూ లేనివిధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల కుటుంబాల్లో సంతోషాన్ని నింపారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. 14ఏళ్లలో ఏనాడు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చని తెదేపా ప్రభుత్వం వైకాపా ప్రభుత్వంలో వైకాపా ప్రభుత్వం అభివృద్ధి జరగలేదంటూ ఎల్లోమీడియాతో కలిసి దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నంద్యాల నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగితే ఎలాంటి అభివృద్ధి జరగలేదంటూ అవాస్తవాలు పలుకుతున్నారని నియోజకవర్గంలో ఏవిధంగా అభివృద్ధి జరిగిందో ప్రజలందరికి తెలుసన్నారు. తెదేపా నాయకులు ఎన్ని కుయుక్తులు పన్నినా మంచి చేసిన వారిని ప్రజలు ఆదరిస్తారని వచ్చే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ మాబున్నీసా, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృత్‌రాజు, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, తహశీల్దారు శ్రీనివాసులు, సచివాలయాల కన్వీనర్ దాల్‌మిల్ అమీర్, మాజీ కౌన్సిలరు అనిల్ అమృత్‌రాజ్, వైకాపా నాయకులు లక్ష్మీనారాయణ, కిరణ్‌కుమార్, మాబాషా, ఆంజనేయులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎస్మా చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి..



**ఆస్పరి, జనవరి 8, ప్రభాతవార్త :** అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తుంటే ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని తీసుకొచ్చిందని తక్షణమే ఎస్మా చట్టాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఎం,సిపిఐ మండల కార్యదర్శులు హనుమంతు, విరుపాక్షి, సి ఐ టి య, ఏ ఐ టి యు సి మండల కార్యదర్శులు రామాంజనేయులు, కృష్ణమూర్తిలు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన ఆస్పరిలో ఏఐటియుసి,సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె 28వ రోజు కొనసాగింది. స్థానిక సచివాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి మానవహారంగా ఏర్పడి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమం ఏపి అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు శ్రీదేవి,జ్యోతిల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం ఉపయోగించి విధులకు హాజరు కావాలని భయభ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు. ఎస్మా చట్టం ఎమర్జెన్సీలో పనిచేస్తున్న డాక్టర్లు,ఆర్టీసి ఉద్యోగులకు వర్తిస్తుందని అంగన్‌వాడీలకు ఏమాత్రం కూడా వర్తించదన్నారు. ఏదో ఒక సాకు చూపించి అంగన్‌వాడీల సమ్మెను నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం ఎన్ని చట్టాలు తెచ్చి ఒత్తిడి చేసినా సమ్మె కొనసాగుతుందని ఎవరు కూడా వీధుల్లోకి చేరబోమన్నారు. తక్షణమే తెలంగాణ మాదిరిగా వేతనాలు పెంచి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న టిఏ,డిఏలను ఇవ్వాలన్నారు. సచివాలయ ఉద్యోగుల చేత అంగన్‌వాడీ సెంటర్లకు సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ఆపాలని ఎస్మా చట్టం ఉపయోగించి అంగన్‌వాడీలపై కేసులు బనాయించి కార్మిక సంఘాల నాయకులపై కేసులు పెట్టి జైలుకు పంపించాలని ప్రభుత్వం చూస్తుందని నేడు అంగన్‌వాడీ సమస్యల పరిష్కారం కావాలని జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు హనుమంతు,రమేష్,దస్తగిరి,బ్రవమమయ్య,ఏపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు శ్రీదేవి,విజయలక్ష్మి,రాజమ్మ,విశ్వకుమారి,చిట్టెమ్మ,నాగమణి,అనంతలక్ష్మి,సుధా తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీదారులకు అన్నదానం



**నంద్యాల క్రైం, జనవరి 08, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టరేట్ పోలీసు స్పందన కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారులకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో గుడ్‌షెప్పర్డ్ సీపీఎల్ సహకారంతో భోజన ఏర్పాట్లను చేయడం జరిగింది. ప్రతి సోమవారం వచ్చే అర్జీదారులకు ఈకార్యక్రమం చేపడుతున్నట్లు సొసైటీ ఛైర్మెన్ పర్ల దస్తగిరి, సీపీఎల్ గ్రూప్ అధ్యక్షులు డా.ఎంఎస్‌సి.మనోజ్‌కుమార్, క్రిస్టియన్ మైనార్టీ సెక్రటరీ కారు రవికుమార్ తెలిపారు ఈకార్యక్రమంలో డీఆర్‌ఓ పుల్లయ్య చేతుల మీదుగా అన్నదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో కామిరెడ్డి చర్చిల్, ఇంజెర్ల ప్రేమ్‌కుమార్, దాసరి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డికి విధ్వంసం అరాచకం తప్ప రైతుల సంక్షేమం పట్టదు



**బనగానపల్లెరూరల్, జనవరి8, ప్రభాతవార్త:** మన రాష్ట్రంలో కరువుకోరల్లో చిక్కుకున్న రైతన్నల సంక్షేమం ఈ సైకో జగన్‌రెడ్డికి పట్టదని కేవలం విధ్వంసం,అరాచకంతో పాలన సాగిస్తున్నారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు.సోమవారం స్థానిక తేదేపా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరి వల్ల ఒక రాష్ట్రం,ఒక తరం కోట్ల మంది ప్రజలు ఇంతగా నష్టపోయిన సందర్భం దేశంలో మరెక్కడలేదన్నారు.ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలుపెట్టి రా ష్ట్రాన్ని నిలువునా ఈ సైకో జగన్ రెడ్డి కూల్చివేశారని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి ఆరోపించారు.అదే విధంగా వ్యవసాయశాఖను మూసివేయడం జరిగిందన్నారు.హార్టికల్చర్ రైతులు రోడ్డునపడ్డరన్నారు.రైతన్నలు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక రైతులు దగా పడ్డారన్నారు.పచ్చగా ఉండాల్సిన రాష్ట్రంలో ఈ వైకాపా పాలనలో రోజుకు ముగ్గురు రైతులు ఆత్మహత్యలకు గురవుతున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.ఈ ప్రభుత్వం అన్నదాత ఆక్రనందన అని జగన్‌రెడ్డి రికార్డులను తిరిగేశారన్నారు.రాష్ట్రంలో కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో నిలిచిందన్నారు.అలాగే రైతుల ఆత్మహత్యల్లో మూడవ స్థానంలో,రైతుల అప్పుల్లో దేశంలో మొదటిస్థానానికి చేరుకుందని ఆయన దుయ్యబట్టారు.ఈ మేరకు ధాన్యం కొనేవారులేరని,డ్రిప్ సబ్సిడీలు రావని,వారు పండించిన పంటలకు మద్దతు ధర మాటేలేదన్నారు.అన్నదాతకు బతుకేలేకుండా చేసిన ఘనత ఈ సైకో జగన్‌రెడ్డికే దక్కిందన్నారు.ఈ రైతు ద్రోహి జగన్‌ను రైతు లోకం క్షమించదని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మండిపడ్డారు.అలాగే సాగునీటి ప్రాజెక్టులే కాదుకదా కనీసం కాలువల్లో పూడిక తీయని అసమర్ధ ప్రభుత్వమని ఎద్దేవా చేశారు.ఇందులో భాగంగానే కాంట్రాక్టర్లే ప్రభుత్వాన్ని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టారని ఆయన తెలిపారు.మన ఆ ంధ్రప్రదేశ్ రాష్ట్ర బిడ్డల జీవితాల్లో సైకో జగన్‌రెడ్డి చీకట్లు నింపాడని ఒక డీఎస్సీకి కూడా దిక్కులేదన్నారు.అలాగే పోలీసు ఉద్యోగాలు భర్తీ కాలేదన్నారు.పెట్టుబడులు, ఉద్యోగాలులేవన్నారు.తేదేపా ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు మన రా ష్ట్రానికి అనేక సంస్థలను,పరిశ్రమలను నెలకొల్పి యువతకు ఉద్యోగా ఉపాధి అవకాశాలు కల్పిస్తే ఈ సైకో జగన్ మాఫియా తెచ్చారని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి ధ్వజమెత్తారు.తేదేపా ప్రభుత్వంలో పెట్టుబడులు తెస్తే జగన్ ప్రభుత్వలో టెర్రరిజమ్ తెచ్చి పరి శ్రమలను తరిమివేశారన్నారు.అలాగే తేదేపా ప్రభుత్వం ఉద్యోగాలు తెస్తే జగన్ గంజాయి తెచ్చారన్నారు.తేదేపా ప్రభుత్వంలో ఇచ ్చనవి టీచర్ ఉద్యోగాలు అయితే జగన్‌వి వలంటీర్ ఉద్యోగాలు,మటర్ మార్ట్ ఉద్యోగాలని మాజీ ఎమ్మెల్యే బీసీ అన్నారు.సైకో జగన్ ముఖ్యమంత్రి అయ్యాక అన్నక్యాంటీన్లు ఎత్తివేశాడని,పండుకానుకలు, పెళ్లికానుకలు, చంద్రన్నబీమా,బెస్ట్ అవెలబుల్ స్కూల్స్,ఫీజు రీఎంబర్స్‌మెంట్,రైతు సబ్సిడీలు,దళిత,బీసీల పథకాలను ఎత్తివేశారని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి గుర్తు చేశారు.ఇలా ఒకటి కాదు రెండు కాదు వందకు పైగా సంక్షేమ పథకాలను రద్దు చేసి ఈ సైకో జగన్‌రెడ్డి రాక్షసానందం పొందుతున్నారని ఆయన విమర్శించారు.కావునా ప్రజలు విసుగుచెంది రానున్న మూడు నెలల్లో ఈ జగన్ ప్రభుత్వాన్ని రద్దు చేస్తారని మాజీ ఎమ్మెల్యే బీసీ ధీమా వ్యక్తం చేశారు.

## భీమునిపాడు సచివాలయ పరిదిలో 29కోట్లు ఖర్చు చేశాము-కాటసాని

**కోవెలకుంట్ల, జనవరి 8, ప్రభాతవార్త**



వైసిపి ప్రభుత్వం ఏర ్పడినప్పటి నుండి భీమునిపాడు సచివాలయ పరిదిలో రూ 29కోట్ల 59లక్షలు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేశామని యంయల్ఎ కాటసాని రామిరెడ్డి అన్నారు. సోమవారము కోవెలకుంట్ల మండలంలోని భీమునిపాడు కోటి 98 94000వేల అభివృద్ధి పనులను ఆయన ప్రారింబించారు ఈసందర్భముగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం సంక్షేమంచ అభివృద్ధిని రెండింటిని సమానముగా చూస్తున్నదని చెప్పారు.అందులో బాగంగా భీమునిపాడు సచివాలయ పరిదిలో నేటి వరకు 29కోట్ల, 59లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు.

